




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 320 శుక్రవారం 15-11-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా

# కాంగ్రెస్, బీఆర్ఎస్

**ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న రెండు పార్టీలు**

**బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారం దుర్మార్గం**

**ప్రధానికి స్వాగతం పలకని వారు మాకు పాఠాలు చెబుతారా**

**మీడియా సమావేశంలో మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**న్యూఢిల్లీ,నవంబర్14:** తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్ తదితరులపై మండిపడ్డారు. గతంలో అధికారంలో ఉండగా ప్రధాన మంత్రి రాష్ట్రానికి వస్తే స్వాగతం పలకలేని మొఖాలు ఇవాళ మేమేం చేయాలో చెప్తయా.. అని కిషన్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్ సర్టిఫికేట్ మాకు అక్కర్లేదని అన్నారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లిస్తోందని విమర్శించారు. అందుకే బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారం చేస్తోందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని... గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సి ఉంటుందని ఈ క్రమంలో కొంత జాప్యం జరిగితే తొందరపాటుగా వ్యాఖ్యలు చేయడం సరికాదని, అంతమాత్రాన బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే చెప్పడం అవివేకమని కిషన్ రెడ్డి అన్నారు. అవినీతి ఎక్కడ జరిగినా విచారణ జరపాలన్నది తమ డిమాండ్ అని అన్నారు. కాళేశ్వరం మీద సీబీఐ విచారణకు డిమాండ్ చేశామని, సీఎం రేవంత్ రెడ్డి విచారణ కోరారా.. అని ప్రశ్నించారు. గవర్నర్ నిర్ణయం తీసుకోవాలంటే లీగల్ ఒపీనియన్ అనేది ఉంటుందని చెప్పారు. అమృత్ టెండర్లపై జరిగిన అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ తామే కోర్టుకు వెళ్లామని గుర్తు చేశారు. ప్రజలతో తప్ప ఏ పార్టీతో బీజేపీ ములాఖత్ కాలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని సీరియస్ అయ్యారు.వైఫల్యాలను, అసమర్థత నుంచి దృష్టి మళ్లించేందుకు రెండు పార్టీలు పోటీ పడుతున్నాయని, కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు తమకు అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి ప్రాజెక్టులు ప్రారంభించడానికి వస్తే బయటకు రాని కేసీఆర్, కేటీఆర్‌కు మాట్లాడే అర్హత లేదన్నారు. కలెక్టర్ మీద దాడి తప్పు అని.. కానీ గ్రామస్తులపై అక్రమ కేసులు పెట్టడం కూడా సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో జరిగిన ఘటన అని, ఆయన తన ప్రజలతో మాట్లాడాలని కిషన్ రెడ్డి సూచించారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లలో బీజేపీ అధికారంలోకి రాబోతుందని, ఒక్క అవినీతి, కుంభకోణం ఆరోపణ లేకుండా బీజేపీ, శివసేన ప్రభుత్వ పాలన సాగిందని కిషన్ రెడ్డి అన్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో బొగ్గు శాఖ, గనుల శాఖ విడివిడిగా పెవిలియన్లు ఏర్పాటు చేశామన్నారు. కోల్ ఇండియా ప్రపంచంలోనే 3వ అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారని, ఇది ఏర్పాటు చేసి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. బొగ్గు వెలికితీత ముగిసిన తర్వాత ఆ గనులను పర్యావరణానికి, ప్రజలకు ఉపయోగపడేలా ఎలా తీర్చిదిద్దాలి అన్న విషయంపై పనిచేస్తున్నామని చెప్పారు. బొగ్గు పరిశ్రమలో ప్రమాదాలు లేకుండా కార్మికుల క్షేమమే ప్రధాన ఎజెండాగా కార్యక్రమాలు రూపొందించామన్నారు. వచ్చే ఏడాది అక్టోబర్ వరకు కోల్ ఇండియా ఫౌండేషన్ డే ఉత్సవాలు నిర్వహిస్తామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. దేశ అవసరాలకు 95 శాతం రాగి దిగుమతులు చేసుకుంటున్నామని, నిత్యజీవితంలో కాపర్ వినియోగం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాపర్ సహా అనేక ఖనిజాలు, ధాతువులు, క్రిటికల్ మినరల్స్ విషయంలో ఆత్మనిర్భర్, స్వయం సమృద్ధి సాధించే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. క్రిటికల్ మినరల్స్‌లో లిథియం ఒకటని.. దాన్ని వెలికితీయడం కష్టతరమైన పక్రియ అని పేర్కొన్నారు. ఈ క్రమంలో కాబిల్ సంస్థను ఏర్పాటు చేశామని, ఇది వివిధ దేశాలు సందర్శించి లిథియం నిక్షేపాల వెలికితీత గురించి తెలుసుకుంటుందన్నారు. సముద్రగర్భంలో ఉన్న ఖనిజాల వెలికితీత గురించి వేలం పక్రియ నిర్వహిస్తామని, లిథియం విషయంలో ఆస్ట్రేలియా, అమెరికా, అరబ్ దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని కిషన్ రెడ్డి తెలిపారు.

## అధికారం కోల్పోవడంతో

# రెచ్చగొట్టే యత్నాలు

**ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో బిఆర్ఎస్ నేతలు**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శలు**



**తొలి సమయం, హైదరాబాద్,నవంబర్14:** అధికారం కోల్పోయిన భారాస నేతలు ప్రజలను రెచ్చగొడుతున్నారని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మండిపడ్డారు. లగచర్ల ఘటనతో వారి కుట్రలు బట్టబయలు అయ్యాయని అన్నారు. అధికారం లేకపోవడంతో తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు.ఉన్న ప్రభుత్వాన్ని కూల్చడం పైనే ఆ పార్టీ దృష్టి పెట్టిందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యం ఏంటో కేటీఆర్ చెప్పాలని భట్టి ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో భట్టి మాట్లాడారు. 'నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడమే ప్రభుత్వ వైఫల్యమా అని నిలదీసారు. రైతు రుణమాఫీ చేయడం వైఫల్యమా అని నిలదీసారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెట్టడం ప్రభుత్వ వైఫల్యమా? ఫార్మా క్లస్టర్స్ విస్తరణను వ్యతిరేకించడం బుద్ధి తక్కువ పని అన్నారు. కక్షపూరిత రాజకీయాలకు మేం వ్యతిరేకం అన్నారు. ప్రతిపక్షంగా భారాస తన పాత్ర పోషించిందా చెప్పాలని నిలదీశారు. కులగణన చేస్తామని మాట ఇచ్చాం.దాని ప్రకారం చేసిచూపిస్తున్నాం. ఇది విప్లవాత్మక నిర్ణయం. రాష్ట్రాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. దేశానికి తెలంగాణ రోల్ మోడల్ కాబోతుంది. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకునే ప్రశ్నలు తయారు చేశాం అని భట్టి విక్రమార్క అన్నారు.

## తాను ఎలాంటి వాంఙ్మూలం ఇవ్వలేదు

**హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన పట్నం**

**తొలి సమయం, హైదరాబాద్,నవంబర్14:** తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ లగచర్ల ఘటనలో ఏ1 నిందితుడిగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ప్రభుత్వాధికారులపై దాడి కేసులో చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న నరేందర్ రెడ్డిని గురువారం న్యాయవాదులు కలిశారు. వారి ద్వారా కోర్టుకు నరేందరెడ్డి అఫిడవిట్ పంపించారు. నేను పోలీసులకు ఎలాంటి వాగ్మూలం ఇవ్వలేదు. రిమాండ్ రిపోర్టులో పోలీసులు చెప్పినవన్నీ నిజం కాదు. నా స్టేట్‌మెంట్‌ను పరిగణనలోకి తీసుకొని విచారణ చేయాలి' అని కోర్టుకు పంపించిన అఫిడవిట్‌లో నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం కేబీఆర్ పార్క్ వద్ద మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో తనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## జార్ఖండ్‌లో బిజెపిదే అధికారం

**సోరెన్ ఇంటికి వెళ్లడం ఖామన్న అమిత్ షా**



**రాంచీ,నవంబర్14:** ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో హేమంత్ సోరెన్ సర్కారుకు ఓటమి తప్పదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇక్కడ బిజెపి కూటమి గెలవడం ఖాయమని అన్నారు. ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని కోరకుంటున్నారని అన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన నవంబర్ 23 రోజే సీఎం హేమంత్ సోరెన్ అండ్ కంపెనీకి వీడ్కోలు అన్నారు. ఝార్ఖండ్‌లో మలివిడత ఎన్నికల ప్రచారం సందర్భంగా డుమ్రీలో ఏర్పాటు చేసిన సభలో అమిత్ షా ప్రసంగించారు. అధికార దురాశ వల్లే ఝార్ఖండ్ ఏర్పాటును వ్యతిరేకించిన ఆర్జేడీ -కాంగ్రెస్ ఒడిలో హేమంత్ సోరెన్ కూర్చోవాల్సి వచ్చిందని మండిపడ్డారు. కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమన్న అమిత్ షా.. ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని ఉగ్రవాదం నుంచి విముక్తి చేశారన్నారు. ఝార్ఖండ్‌లో చొరబాట్లను హేమంత్ సర్కార్ ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే చొరబాటుదారులను బహిష్కరిస్తామన్నారు. అనేక పరిశ్రమలు నెలకొల్పి.. ఒక్క యువకుడు కూడా వలస వెళ్లకుండా చూస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. హేమంత్ సోరెన్ గతంలో నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీని సైతం నెరవేర్చలేదన్నారు. భాజపా అధికారంలోకి వస్తే.. యువతకు నెలకు రూ.2వేలు నిరుద్యోగ భృతి కల్పించడంతో పాటు 2లక్షలకు పైగా ఖాళీ ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.

## నడిరోడ్డుపై తల్లీ కొడుకుల దారుణ హత్య

**పాతకక్షలతోనే హత్య చేసినట్లు ఆరోపణలు**

**తొలి సమయం, సంగారెడ్డి,నవంబర్14:** జిల్లాలో గురువారం దారుణం జరిగింది. ఓ వ్యక్తి నడిరోడ్డుపైనే తల్లీకొడుకులను కత్తితో పొడిచి కిరాతకంగా హత్య చేశాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుమ్మడిదల మండలం బొంతపల్లిలోని వీరభద్రకాలనీలో ఈ ఘటన జరిగింది. బిహార్ కు చెందిన నాగరాజు అనే వ్యక్తి తల్లీకొడుకలను కత్తితో పొడిచి చంపేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతులు యూపీకి చెందిన సరోజాదేవి (50), అనిల్ (30)గా గుర్తించారు. కాగా, పాత గొడవలే హత్యకు కారణమని స్థానికులు చెబుతున్నారు.తన రెండేళ్ల కొడుకు చావుకు వీరు కారణమని అందుకే వారిని చంపినట్లు నిందితుడు నాగరాజు చెబుతున్నట్లు తెలుస్తోంది. తన భార్యపై కూడా మృతులిద్దరూ దాడి చేసేందుకు ఇంట్లోకి వచ్చినట్లు ఆరోపించాడు.

## రూ.5వేల కోట్లతో

# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

**- గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి - విద్యాశాఖకు బడ్జెట్‌లో 7 శాతానికి పైగా నిధులు**

**- రాష్ట్రం ఏర్పడ్డాక తొలిసారి బాలల దినోత్సవం - హాస్టళ్లలో ఫుడ్‌పాయిజనింగ్ జరిగితే చర్యలు**

**- ఎల్బీ స్టేడియంలో బాలల దినోత్సవంలో సిఎం రేవంత్**



**తొలి సమయం, హైదరాబాద్,నవంబర్14:** రూ.5వేల కోట్లతో రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇటీవలే హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి. బడ్జెట్‌లో 7 శాతానికి పైగా నిధులు విద్యాశాఖకు కేటాయించాం. ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని పదోన్నతులు ఇచ్చాం, బదిలీలు చేశాం. 11,062 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. టీచర్ పోస్టుల భర్తీ ద్వారా విద్యపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నిరూపించామని సీఎం తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థుల కలలను నిజం చేయడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు. 'రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ భారత తొలి ప్రధానే కాదు.. దేశాన్ని ప్రపంచం ముందు గొప్పగా చూపించిన నేత అని,. నవీన భారత రూపశిల్పి నెహ్రూ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వర్సిటీలకు ఉపకులపతులను నియమించాం. విద్యా వ్యవస్థను బాగు చేసేందుకు విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశాం. ప్రభుత్వ టీచర్లకు ఉన్న అర్హత ప్రైవేటు ఉపాధ్యాయులకు లేదు. అయినా పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించడానికి ఇష్టపడట్లేదు. ప్రభుత్వ బడుల ప్రతిష్ట పెంచే బాధ్యత టీచర్లదే. ప్రజాప్రతినిధులు గ్రామాల్లో విద్యార్థులను కలిసి సమస్యలు తెలుసుకోవాలి. నవంబర్ 14 నుంచి డిసెంబర్ 7 వరకు విజయోత్సవాలు నిర్వహిస్తున్నాం. అనుకున్న విధంగా బాలల దినోత్సవం రోజున ఉత్సవాలు ప్రారంభించాం అన్నారు. అధికారులు జిల్లాల్లో రెండు రోజుల పాటు పాఠశాలలను పర్యవేక్షించాలి. విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలి. హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి అన్నం పెట్టాలి. దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో భోజనం పెడితే ఊరుకునేది లేదన్నారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే జైలుకు పంపుతాం. గత సీఎంను ఏనాడైనా మీరు చూశారా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులను ఏనాడైనా చూశారా? ఈ రోజు మీ రేవంత్ అన్న మీతో చేయి కలిపాడా.. లేదా? దేశానికి ఆదర్శంగా ఉంటామని.. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాబోమని విద్యార్థులు ప్రమాణం చేయాలని సీఎం కోరారు. ప్రభుత్వ హాస్టల్స్, గురుకులాల్లో ఇటీవల జరుగుతోన్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. విద్యార్థులు తినే ఆహారంలో కల్తీ జరుగుతోంది. విద్యార్థులు తినే భోజనంలో పురుగులు, బల్లులు వస్తున్నాయి. ఇక నుండి హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం పెట్టకపోతే జైలుకు పంపుతాం. విద్యార్థులకు గ్రీన్ ఛానెల్ ద్వారా కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వాలి. విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి ఆహారం పెట్టాలి. ముఖ్యమంత్రి, మంత్రులు తినే సన్న బియ్యమే గురుకులాల విద్యార్థులకు భోజనం పెడుతున్నాం. ఎక్కడైనా విద్యార్థులకు దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో భోజనం పెడితే ఊరుకోం' అని సీఎం రేవంత్ రెడ్డి స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో 60 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని.. ఈ విద్యార్థులే రాష్ట్ర భవిష్యత్ అన్నారు. ఇందులోనే కాబోయే ఇంజనీర్లు, డాక్టర్లు, ముఖ్యమంత్రులు ఉన్నారన్నారు. ఈ వేదికగా మీ కళల్ని ప్రదర్శించే అవకాశం నాడు ఇచ్చారా..? కానీ మీ రేవంత్ అన్న మిమ్మల్ని కలుసుకున్నాడు.. మీతో ఉన్నాడని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫామ్ హౌస్‌లో పడుకున్న కేసీఆర్‌కు వినపడేలా విద్యార్థులు చప్పట్లు కొట్టాలని ఈ సందర్భంగా స్టూడెంట్స్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పండగ పేరుతో సారా బుడ్లతో దొరికిన వారికి శిక్ష తప్పదని పరోక్షంగా కేటీఆర్‌ను హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టును తప్పదోవ పట్టిస్తున్న సిఎం రేవంత్

**లగచర్ల ఘటనతో రైతుల ఆగ్రహం బయటపడింది**

**మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**తొలి సమయం, హైదరాబాద్, నవంబర్14:** తెలంగాణ హైకోర్టును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో భూముల ధరలు తగ్గాయని చెప్పారు. కాంగ్రెస్ మిగతా నాలుగు సంవత్సరాలు అధికారంలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. లగచర్లలో ఉంది ఫార్మా భూమి అని హైకోర్టు కోర్ట్‌కు సీఎం రేవంత్ అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. బయటకు వచ్చి ఫోర్త్ సిటీ అంటున్నారని కేటీఆర్ విమర్శించారు.తెలంగాణ భవన్‌లో గురువారంమీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ భవన్‌కు లగచర్ల భూసేకరణ గిరిజన కుటుంబాలు చేరుకున్నాయి. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉంటానని కేటీఆర్ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి సీట్ కోసం




మంత్రులు ఎదురుచూస్తున్నారని కేటీఆర్ విమర్శలు చేశారు.నల్గొండ ,ఖమ్మం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి , మల్లు భట్టి విక్రమార్క సీఎం చైర్ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ముందుగా తన సీట్ పోకుండా రేవంత్ రెడ్డి చూసుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో భూముల ధరలు పెరిగాయని అన్నారు. ఏమైనా అభివృద్ధి చేస్తారేమోనని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. 'లగుచర్ల ఇష్యూతో సర్కారు బంగపడింది. లగచర్లలో అరెస్టు అయిన వారిని పోలీసులు తీవ్రంగా కొట్టారు. కాంగ్రెస్ కార్యకర్తలను వదిలి పెట్టి బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేశారు . పోలీసులు ఘోరంగా ప్రవర్తిస్తున్నారు.

# కార్తీక మాసం వనభోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు ఆహ్వాన పత్రిక అందిస్తున్న ఆర్యవైశ్య మహాసభ సభ్యులు**



**తొలి సమయం,ఇల్లందు నవంబర్ 14:**
ఆర్యవైశ్య మహాసభ వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 17న ఆదివారం నాడు రొంపేడు రోడ్డు డి. సైదులు మామిడి తోట నందు జరిగే కార్తీక మాసం వనభోజనాల కార్యక్రమానికి విజయవంతం చేయాలని ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరావు, అర్వపల్లి రాధాకృష్ణ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ ఛైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్ రావు ముఖ్యఅతిథిగా రావాలని, ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా పొద్దుటూరి నాగేశ్వర రావు, రాధాకృష్ణ మాట్లాడుతూ కార్తీకమాసంలో ప్రతి ఇల్లు ఓ గుడిగా, ప్రతి గుడి ఓ పుణ్యక్షేత్రంగా మారిపో తుందన్నారు. అంతేకాకు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులందరూ ఏడాదికి ఒకసారి వన సమారాధనలో సామూహిక వన భోజనాలను ఎంతో గొప్పగా నిర్వహించుకుంటామన్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆప్త మిత్రులను వారందరితో సమయం గడిపేందుకు కార్తిక వనభోజనాలు మంచి వేదిక, ఆటవిడుపుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ డైరెక్టర్ కందె రమేష్, తాటిపల్లి సుబ్బారావు, నరేంద్రుల అను, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి యెలుగూరి మధుబాబు, గోరంట్ల విజయ్ కుమార్, కటకం బాలకృష్ణ, పసుమర్తి వాసు తదితరులు పాల్గొన్నారు.

# దళితులు సంఘటితమై పోరాడితేనే మనుగడ: రవీందర్

**తొలి సమయం ఇల్లందు నవంబర్ 14 :**
దేశంలో దళితులు మనుగడ కోసం సంఘటితమై పోరాడాలని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) జిల్లా అధ్యక్షుడు ఏ. రవీందర్ పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి సిపిఐ ఆఫీసులో డిహెచ్పిఎస్ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. పలువురికి సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దేశ వ్యవసాయ రంగ ఉత్పత్తిలో దళితుల శ్రమ అధికంగా ఉందన్నారు. వ్యవసాయ ఉత్పత్తి సంపదలో వారికి రావలసిన న్యాయమైన వాటా రావటం లేదన్నారు. అందుకే దేశంలో దళితులకు ఆర్థిక, రాజకీయ, సామాజిక హక్కుల రక్షణ, సామాజిక న్యాయం కల్పించాలన్నారు. కుల వివక్ష, కుల నిర్మూలన కోసం చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ దేశమంతా అమలు చేయాలన్నారు. ఎస్సీల అభివృద్ధికి కేటాయించిన నిధులను దారి మళ్లించకుండా వారి అభివృద్ధికే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. అనేక సందర్భాల్లో పాలకులు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళితులకు అన్యాయం చేశారన్నారు. డిమాండ్ల సాధన కోసం దేశంలో రాష్ట్రంలో దళితులు సంఘటితమై పోరాడాలన్నారు.



డిహెచ్పిఎస్ లో గ్రామ గ్రామాన దళితులు సభ్యత్వం తీసుకొని సంఘాలను బలోపేతం చేసుకోవాలన్నారు. ఇందుకోసం అఖిలభారత దళిత హక్కుల ఉద్యమం (ఏఐ డిఆర్ఎం) రెండవ జాతీయ మహాసభలు జనవరి 5,6,7 తేదీల్లో హైదరాబాద్ మోక్షగుండ విశ్వేశ్వరయ్య భవన్ లో జరుగుతాయని పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. చిన్న కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిడ్డే మీల్స్ చార్జీలను పెంచాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్యు అభిమన్యు**



**తొలి సమయం ఇల్లందు నవంబర్ 14:**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి (ఎం ఇ ఓ ) స్వామి గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు బయ్యు అభిమన్యు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన ధరలకు అనుకూలంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించిన మిడ్డే మిల్స్ చార్జీల ను పెంచాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల గదులలో ఫ్యాన్సు ట్యూబ్ లైట్ కూడా సరిగా లేవన్నారు అంతేకాకుండా మధ్యాహ్నం పూట భోజనం చేశాక తాగుదామంటే కనీసం త్రాగునీరు కూడా లేని పరిస్థితి మన తెలంగాణ రాష్ట్రంలో ఉంది అన్నారు అంతేకాకుండా వాష్రూమ్స్ మరుగుదొడ్లు కూడా సరిగా లేవు అన్నారు రాష్ట్రంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిల వ్యవస్థకు చేరాయి అన్నారు విద్యార్థులు భయభ్రాంతులతో ఎప్పుడు కులుతాయో అని భయపడుతూ చదువుకుంటున్నారన్నారు రాష్ట్రంలో విద్యారంగా సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పట్టించుకోవడం లేదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరం దగ్గరికి వస్తున్న కూడా తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యల పైన స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన ఆందోళనలు ఉంటాయని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అరుణ్ అభిషేక్ లెనిన్ ఉదయ్ రాహుల్ వంశీ మధు పవన్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి వన సమారాధనకు దేవాదాయ మంత్రి కొండా సురేఖ



**తొలి సమయం ఇల్లందు నవంబర్ 14:**
ఈనెల 24న పద్మశాలి సంఘం తలపెట్టిన వన సమారాధన కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రిని రాష్ట్ర పద్మశాలి సంఘం ఆహ్వానించగా ఆమె సముఖతను వ్యక్తం చేశారు.. హైదరా బాదు లోని రాష్ట్ర సచివాలయంలో పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ రాష్ట్ర సీనియర్ నాయకులు గుంటి నరేష్ ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్, ఇల్లందు పట్టణ పద్మశాలి సంఘ అధ్య క్షులు గోచికొండ సత్యనారాయణ, గౌరవ సలహా దారు ఊరుగొండ ధనుంజయ్, సిరిమల్లె రాజు ప్రధాన కార్యదర్శి దోమల రా పర్వ రాధాకృష్ణ తదితరులు సామూహికంగా. మంత్రి కొండ ఆహ్వానించారు

## భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి.. ప్రత్యేక గ్రామసభ

**అటవీ హక్కుల చట్టం, పెసా చట్టం అవగాహన శిక్షణ**
**ఆదివాసి సేన ఇల్లందు మండల కన్వీనర్,కోటి పునెం**

**తొలి సమయం ఇల్లందు నవంబర్ 14:**



నేడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి పురస్కరించుకుని ప్రత్యేక గ్రామసభ నిర్వహి ంచ బడునని ఇల్లందు మండల ఆదివాసి సే నా కన్వీనర్ కోటి పూనెం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రత్యేక గ్రామసభలో అటవీ హక్కుల చట్టం పెస చట్టం అవగాహనపై శిక్షణ ఇవ్వబడును అన్నారు. ఈ సభలో రాజ్యాంగ పీఠిక గురించి ప్రారంభమై, గ్రామపంచాయతీ అభివృద్ధి, మాదక ద్రవ్య రహిత సమాజం నిర్మాణం కోసం, ప్రజలు చర్చించే అంశాల పైన ఈ సభ కొనసాగుతుందని అన్నారు.. పర్యావరణం,ప్రకృతి పరిరక్షణలో భాగంగా పాల్గొన్న ప్రతి ఒక్కరు మొక్కను నాటే కార్యక్రమం ఉంటుందన్నారు, గ్రామ సభ అంశాలు ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు.. అందుకే ఈ గ్రామ సభకు అశేషంగా పాల్గొని మన జాతి అస్తిత్వము మనుగడకు సంబంధించిన చట్టాలపై అవగాహన పొందుదామని పిలుపునిచ్చారు.

## ఏపి విభజన చట్టం మేరకు
# సీట్లు పెంచాల్సిందే

**న్యూఢిల్లీ,నవంబర్14:** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవ స్థీకరణ చట్టం–2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి. ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయి.

ఫార్మా విలేజ్ లగచర్ల లో కలెక్టర్ పై జరిగిన దాడితో తెలంగాణ సమాజం సర్వత్రా కేటీఆర్ మరియు కల్వకుంట్ల కుటుంబం పై విమర్శలతో కూడిన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ సంబంధిత మాజీ ప్రజా ప్రతినిధులది ప్రతిపక్ష పాత్ర కన్నా పాషవికమే ఎక్కువగా కనపడుతోంది.. అధికారం కోల్పోయిన తొలినాళ్ల నుండి వారు చేసే పనులన్నీ అక్కసుతో కూడుకున్నవి గానే ఉన్నాయని విమర్శలు వస్తున్నాయి.. ప్రతిపక్షంగా కొనసాగాలనుకుంటే.. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారేంటీల అమలుకై ఊరురా చైతన్య పరచడానికి బదులు.. ప్రభుత్వాన్ని అస్థిరపరచడంలో భాగంగానే ఫార్మా విలేజ్ లగచర్ల లో కలెక్టర్ పై దాడి జరిగినట్లుగా పోలీసుల ఇన్వెస్టిగేషన్ నివేదికల ఆధారంగా తెలుస్తోంది అత్యంత గౌరవప్రదమైన జిల్లా ప్రథమ పౌరుడు ఐఏఎస్ అధికారి కలెక్టర్ పైదాడికి వ్యూహరచన మొత్తం కెటీఆర్ ఆదేశానుసారంగా పట్నం మహేందర్ రెడ్డి డైరెక్షన్ లో సురేష్ అనే ఉన్మాది ఈ ఘూతకానికి పాల్పడినట్లు వివిధ కథనాల ద్వారా తెలుస్తోంది

# కేటీఆర్ దూకుడుకు ముగుతాడు



- ప్రభుత్వాన్ని అస్థిరపరిచేకుట్రలో భాగంలోనే లగచర్లలో కలెక్టర్ పై దాడి ఘటన..
- తెలంగాణలో టిఆర్ఎస్ ది ప్రతిపక్ష పాత్ర కన్నా పాషవికమే ఎక్కువ

**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ నవంబర్ 14:**
అధికారాన్ని కోల్పోయిన తొలినాళ్ల నుండి బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షం కన్నా పాషవిక కార్యక్రమాలు, కృత్రిమ అల్లర్లు సృష్టించి ప్రభుత్వాన్ని అస్థిరతలో పడేసే అపరిపక్వ రాజకీయాలకు ఆజ్యం పోశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లో అరాచకం సృష్టించి దేశవ్యాప్తంగా ప్రభుత్వ వ్యతిరేకతను చర్చనీయాంశం చేయాలని కుట్రలో భాగంగా.. కృత్రిమ ఉద్యమాలుతో ప్రభుత్వాన్ని ఉడికించే ప్రయత్నం చేస్తున్నారు. నిజంగా తెలంగాణపై కల్వకుంట్ల కుటుంబానికి ప్రేమ ఉంటే.. మల్లన్న సాగర్ రైతులను ఆదుకునేవారు.. నిరుద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులను టార్చర్ పెట్టే వారు కాదు, బీసీ వర్గాలను దళిత సమాజాన్ని అక్కున చేర్చుకునేవారు, రైతు ఆత్మహత్యలను పరిహాసం చేసేవారు కాదు . పది సంవత్సరాలు ప్రాజెక్టుల పేరుపైన, రీ డిజైన్ పేరున ఆర్థిక అరాచకాలు సృష్టించారు. అనే అపవాదు మూట కట్టుకున్నారు.. ప్రతి పథకం వెనుక డబ్బులు పోగేసుకున్నారు ఆడిబిడ్డ కల్వకుంట్ల కవిత.. బతుకమ్మ సెంటిమెంటును, జాగృతి పేరున రాజకీయ తాండవం చేసిన విధానం.. ఆ తర్వాత లిక్కర్లో దొరికిపోవడం. తర్వాత ఆమె రాజకీయ ప్రస్థానం కథ కంచికి ఆమె ఇంటికి అన్నట్లుగా ముగిసింది..

అన్నిటికంటే ముఖ్యంగా ధర్నా చౌక్ ను ఎత్తివేశారు.. ఇది తెలంగాణ సమాజానికి చెంపపెట్టుగా చరిత్రలో నిలిచిపోయింది..

**ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి ప్రజలను చైతన్యం చేయడానికి బదులు..కృత్రిమ ఉద్యమాలు**

కులగణన పై బురద జల్లడానికి కేటీఆర్ వి అన్ని కూడా చీఫ్ ట్రిక్స్ చిట్కాల్లో భాగంగా అపరిపక్వ స్టేట్మెంట్లు గా ఉన్నాయి.. కుల గణన ఎన్యుమరేట్స్ అడిగే ప్రశ్నలకు సానుకూల సమాధానాలు చెప్పకుండా వేధింపులు, కుక్కను వదిలిన ఓనర్ ఘటన వెనుక కూడా కేటీఆర్ పుణ్యమే అనేది వైరల్ అవుతుంది. అత్యంత పూజనీయమైన గౌరవ హోదాలో ఉన్న కలెక్టర్ పైకి ఓ ఉన్మాది సురేష్ ను ముందుంచి కలెక్టర్ పై దాడికి కుట్ర చేయడంతో కెటి ఆర్ అడ్డంగా దొరికిపోయారు.. ఇటీవల దళిత బందు ధర్నాలోని లబ్ధిదారులను కౌశిక్ రెడ్డి రెచ్చగొట్టిన విధానం రాజకీయాల కన్నా రౌడీయిజానికే ప్రాముఖ్యతనిస్తే ముందుకు పోతామనుకునే వారి పన్నాగం వారి అపరిణితిని తెలియజేస్తోంది.. నిరుద్యోగుల సమస్యల్లో తల దూర్చి వాళ్ల ఉద్యమాలపై ప్రభుత్వానికి సానుకూలత కన్నా వ్యతిరేకత వచ్చే విధంగా ఆ ఉద్యమాన్ని పక్కదోగ పట్టించారు.. ప్రభుత్వ వ్యతిరేక ఉపన్యాసాల్లో ముఖ్యమంత్రి, మంత్రులను ప్రోటోకాల్ ను గౌరవించకుండా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడిన విధానం మొత్తం కూడ గత పది ఏళ్లలో అధికారం ముసుగులో ప్రజాస్వామిక విధానాలకు పరాకాష్టగా తెలుస్తుంది..

## తెలంగాణ నా అడ్డా అనే అహంకార భావన కనిపిస్తోంది

తెలంగాణ సమాజంలో సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ దూకుడు పట్ల ఉన్న సహనాన్ని చేతకానితనంతో జమ కట్టే ప్రమాదం లేకపోలేదు.. ఆలస్యం అమృతం విషం కూడా కావచ్చును.అనే విశ్లేషణలు కొనసాగుతున్నాయి..గత ప్రభత్వ కాళేశ్వరం అవినీతి.. అక్రమ ఫోన్ టాపింగ్ అంశాల పైన్నే కాలం గడుపుతూ.. హైడ్రా,మూసి ప్రక్షాళన అంశాలను ముందుకు తెచ్చారు. అనే విమర్శలు సర్వత్రా వస్తున్న క్రమంలో.. ఇంకో అడుగు ముందుకేసి.కెటిఆరే . కలెక్టర్ పై దాడికి రైతులను ఉసికొల్పగా.. పట్నం నరేందర్ రెడ్డి, సురేష్ లను మాత్రమే అరెస్టు చేయడంలో ఉన్న ఇంట్రెస్ట్ కేటీఆర్ ను అరెస్టు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి జాప్యం చేస్తున్నారు అనే చర్చోప చర్చలకు తావిస్తోంది. సాధ్యమైనంత త్వరలో కేటీఆర్ దూకుడుకు ముగుతాడు వేయకపోతే. కాంగ్రెస్ పార్టీ తన పలుచదనానికి నిదర్శనంగా నిలుస్తుంది అనే టాక్ నడుస్తోంది..

# డిప్యూటి స్పీకర్‌గా రఘురామ బాధ్యతలు

**స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టిన అయ్యన్న, బాబు, పవన్**

**నాటునాటు ఎంత పాపాఉలరో...రఘురామ రచ్చబండ అంతపాపులర్**

**ఎంపిగా ఉన్న రఘురామను కస్టోడియల్ టార్చర్ పెట్టి హింసించారు.**

**ఆనాటి ప్రభుత్వ తీరును వివరించిన సిఎం చంద్రబాబు**

**మిమ్ములను రాకుండా చేసిన వారే..సభకు రాకుండా పోయారన్న పవన్**

**అమరావతి,నవంబర్14:** శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన రఘురామకృష్ణరాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రఘురామను స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టారు. దీంతో ఆయన డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రఘురామను చంద్రబాబు, పవన్, అయ్యన్న పాత్రుడు అభినందించారు. అనంతరం తెదేపా, జనసేన, భాజపా ఎమ్మెల్యేలు స్పీకర్ స్థానం వద్దకు వెళ్లి ఆయనకు అభినందనలు తెలిపారు. 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాలో నాటు నాటు పాట ఎంత పాపులర్ అయ్యిందో.. రఘురామకృష్ణరాజు రచ్చబండ ప్రోగ్రాం రాజకీయాల్లో అంతే పాపులర్ అయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు బాధ్యతలు చేపట్టిన తర్వాత అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా రఘురామకు సీఎం చంద్రబాబు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. తెలుగు బిడ్డగా పంచెకట్టులో వచ్చిన రఘురామ.. స్పీకర్ స్థానానికి నిండుతనం తీసుకొచ్చారని చంద్రబాబు కొనియాడారు. కొత్త బాధ్యతలో రఘురామను చూస్తుంటే సంతోషం కలుగుతోం దన్నారు. 'ఒకే రోజులో ఫిర్యాదు, ఎఫ్‌ఐఆర్, అరెస్టు మూడూ జరిగాయి. శుక్రవారం అరెస్టు చేస్తే కోర్టు ఉండదు కాబట్టి జైల్లో పెట్టొచ్చని కుట్ర చేశారు. పోలీసు కస్టడీలో ఉన్న రఘురామపై దాడి చేయడం దారుణం. లాఠీలు, రబ్బర్ బెల్టులతో అరికాళ్లపై కొట్టారు. కొట్టినట్టు కోర్టులో చెబితే కస్టడీకి వచ్చినప్పుడు చంపేస్తామని బెదిరించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు పంపి వైద్య పరీక్షలు చేయాలని కోర్టు చెప్పింది. ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లకుండా నివేదికను తారుమారు చేసేందుకు యత్నించారు. వైద్యపరీక్షల నివేదిక కోర్టులో సమర్పించేందుకు ఆలస్యం చేశారు. రఘురామను తీసుకురావాలని కోర్టు చెబితే తీసుకెళ్లకుండా మొరాయించారు. చివరికి హైదరాబాద్ మిలిటరీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేశారు. ఆ నాటి సీఎం.. రఘురామకృష్ణరాజును పోలీసులతో కొట్టించి, ఆ దృశ్యాలను సెల్‌ఫోన్‌లో చూసి పైశాచిక ఆనందం పొందారు. రఘురామ ఎంపీగా పనిచేసిన ఐదేళ్లలో నియోజకవర్గానికి రానియ్యకపోతే.. రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజలకు దగ్గరయ్యారు. పోరాట యోధుడిగా గెలిచిన రఘురామను అభినందిస్తున్నా. ఆ నాడు మిమ్మల్ని రాష్ట్రానికి రానీయని వాళ్లు.. నేడు మీ ముందు సభలోకి రాలేని, కూర్చోలేని పరిస్థితి వచ్చింది. ఇది.. దేవుడు రాసిన స్క్రిప్టు' అని చంద్రబాబు అన్నారు.పారిశ్రామిక వేత్తగా, రాజకీయ వేత్తగా ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణమరాజు గుర్తింపు తెచ్చుకున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. విశాఖపట్నంలో గల ఆంధ్రాయూని వర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఫార్మసీ చేశారని.. డిస్టెన్షన్‌లో రఘురామ పాస్ అయ్యారు. ఎడిబుల్ ఆయిల్‌లో కూడా ఆయన వ్యాపారం చేశారు. అప్పట్లో సిరీస్ ఫార్మాను ఆయన స్థాపించారు. డిప్యూటీ స్పీకర్ 2019లో నరసాపూర్ ఎంపీగా పోటీ చేసి గెలిచారు. ఏదైనా ముక్కుసూటిగా రఘురామ మాట్లాడు తారు. కల్మషం ఉండదు ముందు, వెనుక చూడకుండా మాట్లాడుతారు. ఎక్కడైనా తప్పులు ఉన్నప్పుడు కుండబద్దలు కొట్టినట్టు చెబుతారు. అదే రఘరామకు ఇబ్బందులు తెచ్చింది. జగన్ ప్రభుత్వం ఏపీలో టెర్రరిజన్ని స్పాన్సర్ చేసింది. అధినేత నిర్ణయాలతో విభేదించినప్పుడు కావాలంటే పార్టీకి దూరంగా ఉంటారు. అయితే రఘురామపై జగన్ ఏవిధంగా కుట్రపన్నారో చూశాం.ముందు బెదిరించారు తర్వాత భయపెట్టారు. ఏకపక్షంగా తన సొంత ఎంపీపై లేని రాజద్రోహం కేసును నమోదు చేసి మే 14న ఆయన పుట్టిన రోజున అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందాలని అరెస్టు చేశారు. ఒక ఎంపీని పోలీసు కస్టడీలో టార్చర్ చేయడం సీఐలు, ఐపీఎస్ అధికారులు దీనిలో పాల్గొనడం దేశంలో ఇదే మొదటిది, ఆఖరు సంఘటన కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. జగన్ హయాంలో శుక్రవారం వస్తే ఎక్కడికక్కడ కూల్చివేతలు, అరెస్టులు చేశారు. గుంటూరు సీఐడీ ఆఫీసులో అయిదుగురు ముసుగులో వచ్చి రఘురామపై విపరీతంగా దాడి చేశారు.

# పీసా గ్రామసభల ద్వారా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక చేయాలి

**- వాజీడు తాసిల్దారుకి వినతి పత్రంఅందజేసిన - జిఎస్పి రాష్ట్ర కార్యదర్శిపూనెం సాయి**

**- ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు బోదెబోయిన సురేష్**

**తొలి సమయం, వాజేడు, నవంబర్ 14**

గురువారం రోజునా పీసా గ్రామసభల ద్వారా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక చేయాలని వాజీడు తాసిల్దారుకి వినతి పత్రంఅందజేసిన జిఎస్పి రాష్ట్ర కార్యదర్శిపూనెం సాయి,ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు బోదెబోయిన సురేష్ అనంతరం వారు మాట్లాడుతూ ఆర్టికల్ 342 ప్రకారంగా 1/70చట్టానికి అనుకూలంగా ఏజెన్సీ ప్రాంతంలో పీసా గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక జరగాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో పూర్తి హక్కులు పీసా గ్రామ సభలకు ఉంటుందని ఆయన అన్నారు.ఎంపిక ప్రక్రియ లో కీలక పాత్ర పీసా గ్రామ సభలకె ఇవ్వాలని భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఏజెన్సీ చట్టాలను పట్టించుకోకుండా ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఇందిరమ్మ ఇండ్లు గిరిజనేతరులకు ప్రకటిస్తే మాత్రం చూస్తూ ఊరుకోమనిఅన్నారు.ఆదివాసి చట్టాలను గౌరవించవలసిందేనని ఉన్నారు గత ప్రభుత్వం కూడా డబల్ బెడ్ రూములు తమ పార్టీ కార్యకర్తలకె ప్రకటించారని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే అడుగుజాడల్లో నడుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 5వ షెడ్యూల్ భూభాగంలో పీసా 1/70 చట్టాలను అమలు చేసే బాధిత అధికారులపై ఉందని ఆ చట్టాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్లు పీసా గ్రామ సభల ద్వారా నిరుపేద ఆదివాసీలకే కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. పేసా గ్రామ సభలు పెట్టి గ్రామ సభలో 1/70చట్టం, పేసా చట్టాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. పేసా చట్టం, అటవీ హక్కులచట్టం పై శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ సభ అంశాలు ఆన్లైన్ లో నమోదు చేసే విదంగా చుడాలని అన్నారు. ఈ సమావేశంలో యాలం కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు



# విద్యార్థులు నిజ జీవితం లో ఉన్నత శిఖరాలు అదిరోహించాలి

## ప్రధానోపాధ్యాయులు ఆనందరావు





**తొలి సమయం, వాజేడు, నవంబర్ 14**

ములుగు జిల్లా వాజేడు మండలంలో విద్యార్థులు నిజ జీవితంలో ఉన్నత శిఖరా అధిరోహించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు అన్నారు. గురువారం భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా పాఠశాలలో బాలల దినోత్సవం తో పాటు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని నెహ్రూ కి పిల్లలు అంటే అమితమైన ప్రేమ అని అందుకే ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని దేశంలో బాలల దినోత్సవం జరుపుకుంటున్నారని తెలియజేశారు. నెహ్రూ భారతదేశ స్వాతంత్రం కోసం చేసిన కృషి స్వాతంత్రానంతరం దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు నెహ్రూ లాంటి మహనీయుల జీవిత చరిత్రలను చదివి వారిని ఆదర్శంగా తీసుకొని ఉత్తమ పౌరులుగా మారి దేశాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. స్వయం పరిపాలన దినోత్సవం లో ఉపాధ్యాయులుగా ఒక రోజు అనుభవాన్ని గడించిన ఉపాధ్యాయ విద్యార్థులు నిజజీవితంలో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, పాఠశాలకు పుట్టిన ప్రాంతానికి, మంచి పేరు తేవాలని ఆయన సూచించారు. అనంతరం స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల హెచ్ఎం గా పనిచేసిన భరత్ చంద్ర అధ్యక్షతన ఉపాధ్యాయులుగా బోధించిన విద్యార్థులచే సభా కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు తాము ఒకరోజు ఉపాధ్యాయులుగా పొందినటువంటి అనుభవాలను బోధనలో తాము ఎదుర్కొన్న ఒడిదుడుకులను తెలియజేశారు. మహేష్ ఒకరోజు పాఠ్యాంశం బోధించడం కోసం మూడు రోజులు శ్రమించా పాఠశాలలో ఒకరోజు పాఠ్యాంశం బోధించడానికి తాను మూడు రోజులు శ్రమించాల్సి వచ్చిందని ఒకరోజు ఉపాధ్యాయునిగా పనిచేసిన విద్యార్థి మహేష్ తెలిపారు ఉపాధ్యాయులు తాము పాఠ్యాంశాలు బోధించడానికి ఎంత కష్టపడతారో ఈరోజు తాను బోధించడం వలన తెలిసిందని తెలియచెప్పాడు విద్యార్థులు ఉపాధ్యాయులను విసిగించకుండా వారి శ్రమను గుర్తించి చెప్పిన పాఠ్యాంశాలు సరిగా వినాలని మహేష్ తెలియజేశారు. ఇలా విద్యార్థులు అందరూ తమ ఒకరోజు బోధనలో ఉన్న అనుభవాలను తోటి విద్యార్థులు ఉపాధ్యాయులతో పంచుకున్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలోన్యాయ నిర్ణేత లు గా ప్రభాకర్, శ్రీరంగం, రాజేష్ లు వ్యవహరించి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు గా మహేష్ ,రాహుల్,మహేశ్వరి ల ను ఎంపిక చేసారు.ఆటల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు అందించిన బహుమతులను చూసి విద్యార్థులు చాలా సంతోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పొరిక స్వరూప్ సింగ్, నునావత్ శ్రీకాంత్, కంచు ప్రభాకర్, బొగ్గం కుమార్ బాబు, కోకిల శ్రీరంగం రాజ్యలక్ష్మి, రాజేష్ సిందే, రాణి పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకోపోయినా యువకున్ని కాపాడిన ఎల్కతుర్తి పోలీసులు





**తొలి సమయం, ఎల్కతుర్తి, నవంబర్ 14**

పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోబోయిన యువకున్ని కాపాడిన ఎల్కతుర్తి పోలీస్. గురువారం సాయంత్రం గుర్తు తెలియని యువకుడు ఇందిరానగర్ శివారులో పురుగుల మందు తాగబోతుండగా పక్కన గమనించిన వారు ఎస్సై కి సమాచారం అందజేశారు. వెంటనే స్పందించిన ఎస్సై గోదరి రాజకుమార్ సిబ్బంది బక్కయ్య, రాజు ల తో కలిసి వెళ్లి యువకుడ్ని కాపాడారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు ములుగు జిల్లా, మల్లంపల్లి మండలం శాంతినగర్ గ్రామానికి చెందిన గంట కిరణ్ యువకుడు 35 సంవత్సరాలు ఇంట్లో వ్యక్తిగత సమస్యలతో మనస్తాపం చెంది, ములుగు నుండి ఎల్కతుర్తికి వచ్చి ఆత్మహత్య చేసుకోబోతుండగా నిండు ప్రాణాలను కాపాడారు. గమనించిన ప్రజలు సైతం అభినందనలు తెలిపారు. కాపాడిన ఎస్సై గోదరి రాజకుమార్, కానిస్టేబుల్ బక్కయ్య,రాజును సీఐ పులి రమేష్ ప్రత్యేకంగా అభినందించారు.

# మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

**- డ్రగ్స్ రహిత సమాజంగా తీర్చిదిద్దాలి - ఎల్కతుర్తి సీఐ పులి రమేష్**







**తొలి సమయం, ఎల్కతుర్తి ,నవంబర్ 14**

మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్సై గోదరి రాజ్ కుమార్ సూచించారు. చిల్డ్రన్స్ డేను పురస్కరించుకొని కార్మెల్ పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. మత్తు పదార్థాలతో వచ్చే అనర్థాలపై విద్యార్థులు ఆలోచింపజేసేలా వేషధారణతో ప్రదర్శన ఇచ్చారు. జాతీయ నాయకుల వేషధారణతో ఆకట్టుకున్నారు. పలువురు నల్ల రంగు దుస్తులతో 'సే నో టు డ్రగ్స్' ప్లకార్డులు ప్రదర్శించారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలపై విద్యార్థుల నాటకం ఆలోచింపజేసింది. ఈ సందర్భంగా చిన్నారులకు సీఐ బహుమతులు అందించారు. అనంతరం సీఐ పులి రమేష్ మాట్లాడుతూ డ్రగ్స్ సమాజానికి పట్టిన చీడపురుగు అని, దానిని ఆదిలోనే నిర్మూలించాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. మత్తుకు బానిసై ఎంతోమంది యువత, విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ మత్తులో కొందరు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు మత్తు, మద్యం తదితర వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగించినట్లు, విక్రయించినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు తల్లిదండ్రులు విద్యార్థులను ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు ఫాదర్ జాన్ పాల్ రెడ్డి, కార్మెల్ స్కూల్ ప్రిన్సిపాల్ లెస్సెల్, సిస్టర్ వినీత, సిస్టర్ గ్రేస్ మరియా, అర్చన, జైరాజ్, ఉపాధ్యాయులు, హెడ్ కానిస్టేబుల్ విఠల్, బక్కయ్య, కానిస్టేబుల్ సారంగపాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## పాలెం వాగు ప్రాజెక్టులో చాప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు



**తొలి సమయం, వెంకటాపురంనవంబర్ 14**

ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండల కేంద్రంలో పాలెం వాగు ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో 1లక్షల 82 వేల 250 ఉచిత చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే అనంతరం అయన మాట్లాడుతూ వెంకటాపూర్ మండలం లోని పాలెం వాగు ప్రాజెక్ట్ లో 3 రకాల చేప పిల్లలు 1. కట్ల - 72900 , 2. రవ్వ - 91125 3. మెరిగే - 18225 చేప పిల్లలను విడుదల చేయడం జరుతుందన్నారు. గురువారం సుమారుగా 182250 చేప పిల్లలను వదలడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం 100 % రాయితి తో ఉచిత చేప పిల్లల పెంపకం తో ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా సీ ఐ బండారి కుమార్, తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, రమేష్ జిల్లా మత్స్య క్షేత్ర అధికారి , పాలెం మత్స్య సంఘం అధ్యక్షులు సగలం ఆదినారాయణ కేశరావు , ఆలం భాస్కర్ ఆలం శ్రీను, కొమరం రామారావు, మత్స్య శాఖ సిబ్బంది కృష్ణ మౌనిక, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి ఉపాధ్యాయులు

**నేటి పిల్లలే రేపటి భవిష్యత్తు ఉన్నత లక్ష్యాలు సాధించాలి**



**తొలి సమయం, వెంకటాపురం, నవంబర్ 14**

ములుగు జిల్లా నూగురు వెంకటాపురం మండల కేంద్రంలో బర్లగూడెం పంచాయతీ చిరుతపల్లి గ్రామ ఆశ్రమ బాలికల ఉన్నంత పాఠశాలలో నవంబర్ 14 విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ వృత్తిలో ఘనంగా జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పిల్లలు దినోత్సవం గా జరుపుకున్నారు. నవంబర్ 14 దినోత్సవం ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు సబ్కా నాగరాజు నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు అని అనేక లక్ష్యాలు సాధించాలని. అనేక రంగాల్లో ప్రావీణ్యత పొందాలని ప్రతిభవంతులుగా ప్రపంచాన్ని జయించాలని ఆయన కొనియాడారు. పిల్లలంటే జవహర్లాల్ నెహ్రూ అపారమైన ఇష్టమని ఆయన మాట్లాడారు. నేటి విద్యార్థులు రేపటి ఐఏఎస్ ఐపీఎస్గా ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

## గొడిశాల పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు

**తొలి సమయం, సైదాపూర్, నవంబర్ 14**



బాలల దినోత్సవం పురస్కరించుకొని గొడిశాల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలలో విద్యార్థులు గురువుల వేషధారణలో పాఠాలు బోధించారు. అనంతరం బాలల దినోత్సవం గొప్పతనాన్ని వివరిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ పిల్లలకు మంచి చెడులను వారి ఎంచుకునే దారిని జాగ్రత్తగా చూసుకోవాలని,చెడు అలవాట్లకు ముఖ్యంగా ఫోన్లకి దూరంగా ఉండాలని తల్లిదండ్రులు నిరంతరం పిల్లలను గమనిస్తూ ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పండగ పూట కులగణన సర్వే ఎందుకు..?


**హిందువుల ఆచార సాంప్రదాయాలు,**

**మనోభావాలు ప్రభుత్వానికి పట్టావా..?**

**కార్తీక పౌర్ణమి రోజున కుల గణన సర్వే విరమించుకోవాలి**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**తొలి సమయం, కరీంనగర్, నవంబర్ 14**



హిందువులు పవిత్రంగా భావించే కార్తీక మాసం, కార్తీక పౌర్ణమి రోజున కుల గణన సర్వే చేపట్టడానికి నిర్ణయం తీసుకోవడం సరికాదని, హిందువుల ఆచారాలు, సాంప్రదాయాలు, మనోభావాలను గౌరవించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మండిపడ్డారు. అడిషనల్ కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా విద్యాధికారి విడుదల చేసిన మెసేజ్ పై జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా స్పందించారు. హిందువుల పండుగ,పవిత్రమైన కార్తీక పౌర్ణమి రోజున సర్వే చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం దారుణమన్నారు. అనేకమంది ప్రజలు కార్తీక పౌర్ణమి సందర్భంగా వివిధ దేవాలయాలకు, పుణ్యక్షేత్రాలకు వెళ్లే పరిస్థితి ఉందని, అలాంటప్పుడు సర్వే నిర్వహించి ఏం చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం హిందువుల మనోభావాలను గుర్తించకుండా పండుగలు ప్రశాంతంగా నిర్వహించుకోకుండా సర్వేల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తూ మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. కార్తీక పౌర్ణమి రోజున కుల గణన సర్వే చేపట్టడానికి అధికారులు జారీ చేసిన ఆదేశాలను విరమించుకొని, సర్వేను పండుగ పూట వాయిదా వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## చర్ల సాయిదత్త మందిరాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే వెంకటరావు

**తొలి సమయం, చర్ల, నవంబర్ 14**

చర్ల మండలంలోని కార్తీకమాసం రెండవ గురువారం సందర్భంగా స్థానిక శ్రీ సాయిబాబా ఆలయ కమిటీ వారి ఆహ్వానముమేరకు శ్రీ సాయి బాబా దత్తాత్రేయ స్వామి వార్లను భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట రావు దర్శించుకొని ప్రత్యేక పూజా నిర్వహణా కార్యక్రమంలో పాల్గొని ఆ శ్రీ సాయినాథుని ఆశీస్సులు పొందారు. ఈ పూజాకార్యక్రమంలోచర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపుల నాగరాజు గారు-భద్రాచలం మండలం నాయకులు ఆర్కే షాపింగ్ మాల్ యజమాని దొడ్డిపట్ల కోటేశ్వరరావు గారు-స్థానిక భక్తులు, ప్రజలు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101